

శాంతిర్యాలీ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - గోపాలపురం

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఈ నెల 8న జరిగే శాంతియుత నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పెద్దగూడెం గ్రామంలో టిడిపి కార్యకర్త నల్లమాటి ఆనంద్ కుమారుని పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. గత 27 రోజులుగా చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని చెప్పారు. ఈ దీక్షలకు కొనసాగింపుగా ఈ నెల 8 ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు గోపాలపురం చెక్‌పోస్ట్ నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకూ శాంతియుత ర్యాలీని నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీలో పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆక్రమణల చెరలో ఏటుగట్టు

- ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

ప్రజాశక్తి - సీతానగరం

గోదావరి ఏటిగట్టు ఆక్రమణల చెరలో కొట్టుమిట్టాడుతోంది. గోదావరి నీటి ప్రవాహం నుంచి ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంగా ఉండే గోదావరి గట్టును బలహీనపరిచేలా కొందరు వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా గట్టును తవ్వుతూ ఇష్టానుసారంగా అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నారు. కళ్లెదుటే ఇవన్నీ కన్పిస్తున్నా ఇరిగేషన్ అధికారులు పట్టనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

1986లో వరదల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని గోదావరి తీరంలోని ఏటిగట్టును ఎత్తు పెంచడంతోపాటు, మరింతగా పటిష్టం చేసే పనులు చేపట్టారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం, పాలకులకు చిత్తశుద్ధి కరువవ్వడంతో పటిష్టతా పనులు అంతంతమాత్రంగానే సాగాయని గోదావరి పరివాహక ప్రజల వాదన. గోదావరికి వరదలు వచ్చే సమయంలో మాత్రం ఇరిగేషన్ అధికారులు ఏటిగట్టు పటిష్టత కోసం తాత్కాలిక పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. మిగిలిన సమయాల్లో అసలు ఎటిగట్టు వైపు చూసిన దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నుంచి ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వరకూ ఉన్న గోదావరి ఏటిగట్టు ఆక్రమణలకు కేంద్రంగా మారింది. ముఖ్యంగా దేవీపట్నం, సీతానగరం మండల సరిహద్దు ప్రాంతమైన పురుషోత్తపట్నం నుంచి దిగువ రాజమహేంద్రవరం పేపరుమిల్లు ప్రాంతం వరకూ గోదావరి ఏటిగట్టు లోపల లంకలను అనధికారికంగా కొందరు వ్యక్తులు కబ్జా చేసి వివిధ రకాల పంటలను సాగుచేసు కుం టుంటే మరికొందరు ఏటి గట్టును



పురుషోత్తపట్నం వెళ్లే ఏటిగట్టు రోడ్డులో ఆక్రమణలు

ఆక్రమించి వివిధ రకాల వ్యాపారాలకు, దేవాల యాల పేరుతో కట్టడాలు నిర్మిస్తున్నారు. ఈ ఆక్రమ ణలతో పురుషోత్తపట్నం నుంచి సీతానగరం వరకూ సుమారు పది కిలోమీటర్ల పరిధిలోని ఏటిగట్టు రోడ్డు కుచించు కుపోయింది. గోదావరి లంక ల్లోంచి ఇసుకను తరలించేం దుకు పది టన్నులు, ఇరవై టన్నులు, నలభై టన్నులు లోడు కల్గిన భారీ లారీలు ఇదే ఏటిగట్టు రోడ్డుపై వెళ్తున్నాయి. భారీ లారీల రాకపోకలతో గట్టు మరింతగా బలహీనపడుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం గోదావరిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో తాత్కాలికంగా ఇసుక లారీల రవాణా నిలిచింది. వచ్చే సీతాకాలం నుంచి ఇసుక రవాణా ప్రారంభమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రస్తుత నీటి ప్రవాహం వల్ల అక్కడక్కడ ఏటిగట్టు నుంచి నీరు లీకవుతోంది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క ఏటిగట్టు లీకులు, మరోపక్క ఏటిగట్టు ఆక్రమణలు స్థానికులను మరింత ఆందో ళనకు గురి చేస్తు న్నాయి. ఆక్రమణలతో ఏటిగట్టు కుచించు కుపోయింది. సీతా నగరం నుంచి పురు షోత్తపట్నం వెళ్లే ఏటిగట్టు రోడ్డులో ఎదుట వాహనాన్ని తప్పించే పరిస్థితి కూడా లేదు. ఆక్రమణల వల్ల రోడ్డు వెడల్పు తగ్గిపోవడమే దీనికి కారణం. పోలవరం ప్రధాన డ్యామ్ పనులు పుంజుకుంటే ఈ రోడ్డును మరిం తగా విస్తరిం చాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఏటిగట్టును పరిరక్షిచాల్సిన సంబంధిత శాఖ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం చర్చానీయాంశంగా మారింది.

వంగలపూడి గ్రామంలో రామాలయం సమీపంలో ఓ వ్యక్తి ఇరిగేషన్ భూమిని ఆక్రమించి పక్కా కట్టడాన్ని ప్రారంభించాడు. ఇందుకు వంగలపూడి గ్రామ సర్వేయర్ ప్రోత్సాహంతోపాటు, అధికార పార్టీ నాయకుల అండదండలు దండిగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. పూర్వకాలంలో ఒక రెవెన్యూ అధికారి పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారంటూ ఇప్పుడు ఆ వ్యక్తి సుమారు 3 సెంట్లు భూమిని ఆక్రమించి పక్కా నిర్మాణాలు చేపట్టాడు. ఇదంతా కళ్లెదుటే కన్పిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై అనేక విమర్శలు విన్పిస్తు న్నాయి. వంగలపూడిలో ఆక్రమించిన మూడు సెంట్లు భూమిలో పక్కా కట్టడాలకు అనుమతి ఇవ్వలేదని, రేకుల షెడ్డుకు మాత్రమే పంచాయతీ అనుమతి ఇచ్చినట్లు సమచారం. ఏటిగట్టుకు ఇరు వైపులూ ఎటువంటి నిర్మాణాలు ఉండరాదని ఇరిగేషన్ శాఖ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రేకుల షెడ్డుకు పంచాయతీ అధికారులు ఎలా అనుమతి ఇస్తారు? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పక్కా కట్టడంతోపాటు, నిబంధనలకు విరుద్ధంగా ఏటిగట్టుపై ఉన్న ఆక్రమణలను తొలగించడంతోపాటు, ఏటిగట్టు నుంచి కుడివైపునకు వస్తున్న గోదావరి నీటి లీకులను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



వంగలపూడిలో ఏటిగట్టు చెంత అక్రమ నిర్మాణం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

దేశానికి మోడి విధానాలు ప్రమాదకరం

- నవ సమాజ నిర్మాణానికి యువతను సమీకరిస్తాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంబూపాల్ వెల్లడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

దేశానికి మోడీ విధానాలు ప్రమాదకరమని, రాజ్యాంగ వ్యవస్థలను తమ జేబు సంస్థలుగా మార్చి ప్రజలను అణిచివేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంబూపాల్ ఆగ్రహ వ్యక్తం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన సదస్సులో భాగంగా గురువారం వర్క్‌షాపు నిర్వహించారు. రాష్ట్రం, కేంద్రంలో పాలకులు అవలంభిస్తున్న విధానాలు, ముఖ్యంగా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రజలపైనా, ప్రజా సంఘాలపైనా జరుగుతున్న దాడి, ఇతర అంశాలపై చర్చించారు. రెండో రోజు వర్క్‌షాపు విశేషాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంబూపాల్ మీడియాకు వివరించారు. గత తొమ్మిదేళ్లుగా మోడి నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాలు దేశానికి ప్రమాధకరంగా మారుతున్నాయని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య హక్కుల మీద మోడి ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలైన ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చి దాడి చేయిస్తున్నాయని ధ్వజమెత్తారు. రాఫెల్ కుంభకోణం తోపాటు, బిజెపి అవినీతి కుంభకోణాలను బయటపెట్టిన న్యూస్ క్లిక్ పత్రికా యాజమాన్యంపై ఎలాంటి అధారాలు చూపకుండా ఉపా చట్టం కింద కేసులు పెట్టి, న్యూస్ క్లిక్ యాజమాన్యాన్ని అరెస్టు చేయడం ఇందుకు ఓ ఉదాహరణ అని అన్నారు. ఈ దాడులు, మతవిద్వేషాలకు మూలకారణం దేశంలో 47 ఏళ్లకు గరిష్టానికి చేరిన నిరుద్యోగ సమస్యను పక్కదారి పట్టించేందుకేనని పేర్కొన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మోడి తొమ్మిదేళ్లలో కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండి పడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యాపారులకు కారుచౌకగా అమ్మకం పెడుతుందని విమర్శంచారు. అవినీతి, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు లేని నూతన సమాజాన్ని నిర్మించేందుకు యువతను సమీకరిస్తామని అన్నారు. అందుకు రాబోయే కాలంలో సిపిఎం పోరాటాలను సాగించనుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కె.హరికిషోర్, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్, జిల్లా నాయకులు బి.రాజులోవ, పి.తులసి, ఎం. సుందరబాబు, ఎన్.రాజా పాల్గొన్నారు.

విజయదశమికి ఆర్‌టిసి ప్రత్యేక సర్వీసులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విజయదశమి పండుగ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఆర్‌టిసి ద్వారా సాధారణ టికెట్టు ఛార్జీలతో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి కె.షర్మిల అశోక గురువారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి తూర్పుగోదావరి జిల్లాకు మొత్తం 25 బస్సులు ఈ నెల 18వ తేదీ నుంచి ఏర్పాటు చేశామన్నారు..రాజమహేంద్రరం నుంచి విశాఖపట్నం, విజయవాడకు ప్రయాణికుల సౌకర్యార్థం రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు సాధారణ ఛార్జీలతో నడుపుతున్నట్లు తెలిపారు. కావున ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.



వస్తువులను కొనుగోలు చేస్తున్న రైతులు

నూతన షాపులు ప్రారంభం

ప్రజాశక్తి - కడియం

సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రైతుల సౌలభ్యం కోసం నూతనంగా నాలుగు షాపులను గురువారం ప్రారంభించారు. ఆయా షాపులను ఎంపిపి వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, ఐఎన్ఎ మాజీ అధ్యక్షులు పల్ల సుబ్రమణ్యం, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా సత్యనారాయణ (చంటి), అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా ఆంజనేయులు ప్రారంభించారు. నర్సరీ రైతులకు షెడ్ నెట్‌లు, ట్రాలీలు, బ్యాటరీ స్ప్రేయర్‌లు, కొడవల్లు, గమేలాలు మొదలైన నాణ్యమైన పరికరాలను తక్కువ ధరకు అందించాలన్నా లక్ష్యంతో ఈ షాపులను ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియెషన్ పాలక వర్గ సభ్యులు గాధ నాగేశ్వరరావు, రావిపాటి రామకష్ణ, తాడాల బాల మురళీ కృష్ణ, జంగా సుబ్బారావు, అడ్డగర్ల రమేష్, గరగా నాగేశ్వరరావు, తాడాల నాగేశ్వరరావు, పిల్లా శ్రీనివాస్, కొండేపూడి నాగు, వడ్లమూరి రాజేష్, నర్సరీపెద్దలు తిరుమలశెట్టి శ్రీను, తాడాల చక్రవర్తి, తిరుమలశెట్టి భాస్కరరావు, పల్ల సత్యనా రాయణ, పాఠంశెట్టి ప్రకాశం, సిద్దిరెడ్డి సత్తిబాబు, నర్సరీ రైతులు పాల్గొన్నారు.

జెఎస్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. **కడియం** మండలం మురమండ గ్రామంలో జెఎఎస్ క్యాంపును గురువారం పరిశీలించారు. రక్తహీనత నివారణకు ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహార స్టాల్‌ను తిలకించారు. వైద్య శిబిరంలో గుర్తించిన వృద్ధులకు కళ్లజోళ్లను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల్లో రక్తహీనతను నివారణకు వైద్యులు చెప్పిన సూచనలు పాటించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంను వినియోగించుకోవాలని సూచించారు. టోకెన్లు జారీకి నూతన మాడ్యుల్ ఇవ్వడం, ఆమేరకు టోకెన్లు జారీ చేయాలని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా ఇంటింటి సర్వేని నిర్వహించామని, నేరుగా శిబిరానికి వచ్చిన వారికి కూడా టోకెన్లు జారీ చేసి, ఆరోగ్య డేటా ఎంట్రీ పూర్తి చెయ్యలన్నారు. ఇంటివద్దే ఏడు రకాల పరీక్షలను నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్‌లో వారి వివరాలను నమోదు చేసి, అవసరమైన వారికి కేస్ షీట్లను రూపొందించినట్లు తెలిపారు. ఈ



జెఎంస్ కారక్రమ కరపత్రాన్ని పంపిణీ చేస్తున్న కలెక్టర్

కార్యక్రమంలో వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ కె వెంకటేశ్వర రావు, డిసిహెచ్ఒ డాక్టర్ ఎన్.సనత్ కుమారి, ఐసిడిఎస్ పిడి డాక్టర్ కె. విజయలక్ష్మి, మండల వైసిపి కోఆర్డినేటర్ స్టాలిన్, గిరజాల బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** స్థానికంగా నిర్వహించిన జెఎఎస్ కార్యక్రమాన్ని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై వైద్య సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండే వెంకటరావు, సుధాకర్, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **చాగల్లు** మండలంలోని చంద్రవరంలో జెఎఎస్ కార్యక్రమాన్ని సర్పంచ్ మద్దిపాటి శ్రీరామ్మూర్తి ప్రారంభించారు. ఈ క్యాంపులో సుమారు 500 మంది వరకూ వైద్య సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి బొలిశెట్టి రాంప్రసాద్, డాక్టర్ పి.రవికుమార్, డాక్టర్ టి.అరుణ్ రాయ్, ఇతర వైద్యులు పాల్గొని వైద్య సేవలందించారు. **గోకవరం** స్థానిక పంచాయితీ కార్యాలయంలో జెఎఎస్ కార్యక్రమం జరిగింది. తొలుతగా వైఎస్ఆర్ చిత్రపటానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ శిబిరంలో పాల్గొన్న రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి రమేష్, సుంకర వీరబాబు, కర్రి సూరరెడ్డి, నరాలశెట్టి నరసయ్య, తోలేటి రాంప్రసాద్, చింతల అనిల్ కుమార్, దాసరి సతీష్, బత్తుల నానాజీ, తహశీల్దార్ డి సుగుణ, ఇఒపిఆర్‌డి ఎం రాజేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, చాగల్లు

రాజమహేంద్రవరం నగరంలోని కోరుకొండ రోడ్డులో ప్రజాస్వామ్యానికి సంకెళ్ల పేరుతో దీక్ష శిబిరం వద్ద ఇనుప రాడ్లతో చుట్టూ వలయాన్ని నిర్మించి దానిలో టిడిపి శ్రేణులు నిల్చుని 'ప్రజలకు మంచి చేసిన నాయకుడు జైల్లో ఉంటే...రాష్ట్రాన్ని లధోగతి పాల్జేస్తూ 33 కేసులతో పదేళ్లగా బెయిల్‌పై ఉన్న ఆర్థిక నేరస్తుడు స్వేచ్ఛగా బయట ఉన్నాడు' అంటూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి నాయకులు ఆదిరెడ్డి వాసు, కుడుపూడి సత్తిబాబు, షేక్ సుభాన్, చిలా జగదీశ్వరి, తదితరులు పాల్గొన్నారు. చాగల్లు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, దొంగ రామకష్ణ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కొనసాగాయి. కార్యక్రమంలో మహిళలు, వద్ధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



న్యాయానికి సంకెళ్లు అంటూ టిడిపి శ్రేణుల వినూత్న నిరసన

కార్టూ'నిజం'



వెంకటేశ్వరరావు సేవలు మరువలేం

ప్రజాశక్తి - గోపాలపురం

యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు, వేలచింతలగూడెం ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయులు గంగులగుర్తి వెంకటేశ్వరరావు సేవలు మరువలేమని సర్పంచ్ గొళ్ళ దండియా, ఎంపిటిసి సనమండ్ర లాజర్ కొనియాడారు. గురువారం మండలంలోని వేలచింతల గూడెం ఎంపిపి ప్రత్యేక పాఠశాలలో పదేళ్ల ఉపాధ్యాయునిగా సేవలందించి బదిలీపై వెళ్తున్న వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలను అభివృద్ధి చేయడంలోనూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు అవసరమైన విద్యా బుద్ధులను నేర్పించిన ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరువ లేమన్నారు. ఉపాధ్యాయునిగా సేవలందించిన సమ యంలోరూ.50 వేలను దాతల నుంచి సేకరించి పాఠశాలకు అవసరమైన క్రీడా పరికరాలను కొనుగోలు చేశారని గుర్తు చేశారు. అలాగే హెచ్‌పిసిఎల్ సౌజన్యంతో రూ.2 లక్షలతో డ్యూయల్ డెస్కు ఆర్ఒ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని అన్నారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించే వారిని, అటువంటి ఉపాధ్యాయులు తమ పాఠశాలను విడవడం బాధా కరంగా ఉందని, బదిలీపై వెళ్లిన పాఠశాల అభివద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఇంటి హేమ శిరీష, సిఆర్‌పి కొయ్య నాగరాజు, గ్రామ పెద్దలు పసలపూడి అబ్బులు, కౌలూరి రాజు, గెల్ల వెంకట్రావు, పులపాకుల వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



బదిలీ అయిన ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

రేషన్ కోసం తప్పని కష్టాలు



సర్వర్ పనిచేయకపోవడంతో నిల్చున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి - దేవరపల్లి

రేషన్ కార్డుదారులకు కష్టాలు తప్పడం లేదు. సర్వర్లు పనిచేయకపోవడంతో గంటల తరబడి రోడ్లపై బియ్యం సరఫరా చేసే ఎండియు వాహనాల వద్దే పడిగాపులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజుకు 150 కార్డుదారులకి తగ్గకుండా రేషన్ పంపిణీ చేయాలి. సర్వర్లు పనిచేయకపోవడంతో రోజుకు కనీసం 50 మంది కార్డుదారులకు కూడా రేషన్ పంపిణీ కావడం లేదు. సర్వర్ సమస్యతో రేషన్ తీసుకోవడానికి ఎక్కువ సమయం పడటంతో లబ్ధిదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సర్వర్ సమస్య ఇలాగే ఉంటే ప్రజలకు రేషన్ కష్టాలు తప్పవు. రేపటికైనా సర్వ సమస్య తీరుతుందని ఎండియు ఆపరేటర్లు ఆశిస్తున్నారు. ముమ్మందు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జనాలు కోరుతున్నారు.

నృత్య విద్యార్థులకు విసి అభినందనలు

ప్రజాశక్తి - రాజానగరం

తిరుపతిలోని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నృత్య ప్రదర్శన చేసిన నన్నయ విశ్వవిద్యాలయం కూచిపూడి డిప్లమా విద్యార్థులను విసి పద్మరాజు అభినందించారు. యూనివర్సిటీలో విసిని కూచిపూడి డిప్లమా అధ్యాపకురాలు, విద్యార్థులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించి మాట్లాడారు. తిరుపతి బ్రహ్మోత్సవాల్లో రెండు రోజులపాటు నన్నయ కూచిపూడి విద్యార్థులు మహిషాసుర మర్థిని, నారాయణ స్తోత్రం వంటి కీర్తనలకు చక్కని నత్య ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో డిప్లమా ఇన్ కూచిపూడి కోర్సు అనుభవజ్ఞురాలైన అధ్యాపకురాలి పర్యావేక్షణలో ఎంతో విజయవంతంగా నడపబడుతుందని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో నృత్య ప్రదర్శన చేయడం మంచి అవకాశమని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత వేదికలపై నృత్య ప్రదర్శనలను అందించి భారతీయ నృత్య ఔనత్యాన్ని తెలియజేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి విద్యార్థులు ప్రగడ జ్యోతి, టి.కల్పనలను అభినందించారు.

పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి - చాగల్లు

మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో ఆర్‌బికె వద్ద పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ యు.ముఖేష్ కోళ్లలో వచ్చే వ్యాధుల నివారణ, జాతీయ లైవ్ స్టాక్ మిషన్, పెయ్య దూడల పథకాలతోపాటు, సమీకత మిశ్రమ దాణా, కిసాన్ క్రెడిట్ కార్డులు, వివిధ ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు గారపాటి.వెంకట సుబ్బారావు, కంకటాల.బుద్దుడు, కొటారు .నాగేశ్వరరావు, జుట్ట.కష్ణమూర్తి, నిమ్మగడ్డ సురేష్, సిబ్బంది కరిష్మా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యునిగా 'మట్టపర్తి' ప్రమాణం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని దమ్మెన్ను పంచాయతీ 9వ వార్డు సభ్యునిగా మట్టపర్తి అచ్యుతరామయ్య గురువారం పంచాయతీ కార్యాలయంలో ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన టిడిపి బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ, గూడూరి వెంకటకష్ణ, సోమా వెంకటేశులు, ఎంఎస్ఎల్ఎన్ శిరీష, వి కోటేశ్వరరావు, కె కాంతి కుమారి, వి శివాని, కే వెంకట్రావు, జె సౌందర్య, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు 'గౌతమి' విద్యార్థులు

ప్రజాశక్తి - గోపాలపురం

అండర్ 19 విభాగంలో రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని కరస్పాండెంట్ కెఎస్‌డి.ఆశీర్వాదం తెలిపారు. .జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 19 జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కళాశాల నుంచి జొన్నకూటి భాను ప్రసాద్, పసలపూడి భాను, తగరం కీర్తన విజయం సాధించినట్లు తెలిపారు. ఈ నెల 7, 8, 9 తేదీలో చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వై.ప్రసాద్, పిడి టిఎన్‌వి.సాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జక్కంపూడి పుట్టిన రోజు

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం నియోజకవర్గ ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా పుట్టిన రోజు వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. సీతానగరంలో మద్దాల కొండలరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో సర్పంచ్ కొండ్రపు ముత్యాలు చేతుల మీదగా కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. కాటవరం గ్రామంలో మండల కో కన్వీనర్ కరుటూరి హరిబాబు నేతత్వంలో వేడుకలు నిర్వహించారు. విద్యలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన ఇద్దరు విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున బహుకరించారు. యువకులకు వాలీబాల్ జట్టుకు క్రీడా సామాగ్రి అందజేశారు.

నేడు దేవరపల్లిలో స్పందన

ప్రజాశక్తి - దేవరపల్లి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్, భరత్, ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొననున్నారు.

నేరాలు ఘోరాలు

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రౌతులపూడి

అప్పుల్లో ఒత్తిడి భరించలేక గడ్డి మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బి.నాగేశ్వరరావు కొందరు వ్యక్తుల నుంచి అప్పు తీసుకున్నాడు. రోజు రోజుకీ అతనిపై అప్పులోళ్లు ఒత్తిడి చేయసాగారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల మూడో తేదీన అప్పుల్లో ఒత్తిడి తట్టుకోలేక గడ్డి మందు తాగాడు. దీంతో ఆ వ్యక్తి అపస్మారక స్థితిలో వెళ్లడంతో కుటుంబ సభ్యులు తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అతని పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ అబ్దుల్ నబి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

సారా కాస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని తెలికిచర్ల గ్రామ శివారులో పొలంలో నాటు సారా కాస్తున్న బొల్లం సత్యనారాయణను ఎస్ఈబి అధికారులు అరెస్టు చేశారు. సారాను కాసేందుకు సిద్ధం చేసిన మూడు బెల్లపు ఊట డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వ్యక్తిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఈబి ఎస్ఐ పి సుధీర్ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - కడియం

మండల కేంద్రమైన కడియంలోని చైతన్య నగర్ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 12 మంది జూదరులను అరెస్టు చేశారు. ముందస్తు సమాచారంతో ఎస్ఐ ఎల్.బాలాజీ సుందరరావు తన సిబ్బందితో కలిసి ఈ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 12 మందిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ.50,680లను, పదిహేడు సెల్ ఫోన్లు, తొంభై ప్లాస్టిక్ నాణేలు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

డ్రంక్ డ్రైవ్ నిందితులకు జరిమానా

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద కిర్లంపూడి ఎస్ఐ జుజు మహేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 1 కారు, ఆటో, 4 బైకులు నడుపుతున్న డ్రైవర్లను అదుపులో తీసుకుని వారిని గురువారం ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరిచారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు. రెండోసారి మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించినట్లు ఎస్ఐ తెలిపారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని ఇర్రిపాక గ్రామంలో జగ్గంపేట ఎస్ఐ కె.నాగార్జున రాజు ఆధ్వర్యంలో కోడిపందేల శిబిరంపై దాడులు చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, రెండు కోళ్లతోపాటు, రూ.3,600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని శుక్రవారం కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ చెప్పారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందించాలి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేయడమే ప్రభుత్వం విధానమని పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు అన్నారు. గురువారం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా శ్రీరాంపురంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ రావి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందజేసి అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నాళ్ల నుంచో కీలక సమస్య శ్రీరాంపురం కాకినాడ ఆర్‌టిసి బస్సు వెయ్యాలని ప్రజలు ఎంఎల్ఎను కోరారు. దీనిపై ఎంఎల్ఎ తక్షణమే స్పందించి ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి సోమవారం నుంచే కాకినాడ శ్రీరాంపురం ఆర్‌టిసి బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఎల్ఎ ప్రజలకు హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తామని తెలియజేశారు. అనంతరం రూ.35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీరాంపురం రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాల సుదర్శన్, నర్సింహులు నక్క మణికంఠ బాబు, నాయకులు కారే శ్రీనివాసరావు, బండి దావీదు, సానానాగు తదితరులు పాల్గొన్నారు.

2వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మండలంలోని హుస్సేన్‌పురంలో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా శెట్టిబలిజపేటలో ఏర్పాటు చేసిన భారీ అన్నదానంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారు 2000 మందికి భోజనాలు అందజేశారు. పెద్దాపురం నియోజకవర్గ సంయం కన్వీనర్ పెంకే వెంకటలక్ష్మి గ్రామ నాయకులు చల్లా బుజ్జి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలివెల చంద్రశేఖర్, జి.గోవిందు, గుడాల గణేష్, వాసంశెట్టి ముసలయ్య, కొప్పిశెట్టి గోవిందు, దొంగ మునియ్య, పలివెల శివ, బొంతు లోవరాజు, పెంకే గోపి పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ప్రజలకు అందించే సేవల ద్వారానే ప్రజల్లో నిరంతర గుర్తింపు లభిస్తుందని వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు అన్నారు. సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలతో వేడుకలు జరగగా దానిలో సీనియర్ నాయకులు సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని వైస్ చైర్మన్ మోజెస్ పుట్టినరోజు కేకు కోయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల విషయంలో మోజెస్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పేదలకు కిరాణా, కూరగాయలను, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, అధికారులు, కౌన్సిలర్లు, వాలంటీర్లు, శుభాకాంక్షలు తెలిపారు.

వీధి వ్యాపారాల క్రమబద్ధీకరణకు జోన్లు

ప్రజాశక్తి-కాకినాడ


అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ నాగ నరసింహారావు

కాకినాడ నగర సుందరీకరణ, ట్రాఫిక్ సమస్యలు, ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీధి వ్యాపారాలను క్రమబద్ధీకరించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు తెలిపారు. వీటి నిమిత్తం కాకినాడ నగరంలో వ్యాపారాలకు అనుకూలంగా లేనివి, అనువైన ప్రాంతాలను గుర్తించి 42 జోన్లుగా విభజించినట్లు ఆయన వెల్లడించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మెప్మా అధికారులతో ఈ అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం కాకినాడను 11 రెడ్ జోన్లుగాను, 25 గ్రీన్ జోన్లగాను, 6 యాంబర్ జోన్లుగాను విభజించామన్నారు. గ్రీన్ జోన్లలో నిరంతరాయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని, రెడ్ జోన్లలో మాత్రం వ్యాపారాలకు అనుమతించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. యాంబర్ జోన్లలో మాత్రం నిర్దేశించిన సమయాల్లో మాత్రమే వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. గతంలో చేసిన సర్వే ప్రకారం కాకినాడ నగరంలో సుమారు 1900 మంది స్ట్రీట్ వెండర్లను గుర్తించామన్నారు. ఈ సంఖ్యను మరోసారి నిర్ధారించుకుని ఆయా జోన్లలో వ్యాపారాలకు అనుమతించే అంశంపై నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేయాలని కమిషనర్ ఆయా శాఖలను ఆదేశించారు. యాంబర్, గ్రీన్ జోన్లలో వ్యాపారాలు చేసుకునేందుకు అనువుగా నగరపాలక సంస్థ తరపున మంచినీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, ఆయా ప్రాంతాలను చదును చేయడం వంటి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిసిపి కె.హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు, టిపిఆర్ఒ మానే కృష్ణమోహన్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకట రాజు పాల్గొన్నారు.

ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థి, అమెరికాలోని బోస్టన్ గ్రూప్ అధిపతి కోట ఎం.సుబు ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధికి రూ.కోటి నిధులు ఇవ్వడానికి అంగీకరించిన నేపథ్యంలో గురువారం ఎంఒయు చేసుకున్నారు. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ సుబు కోట ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్న రూ.కోటి నిధులతో యూనివర్శిటీలో వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, ఎంపికైన విద్యార్థుల ఆలోచనలను ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేయడానికి కావాల్సిన పరికరాలు, సాంకేతిక సహాయం అందించడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. జెఎన్‌టియుకెలో ఎంటర్ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ కోసం ముందుకు వచ్చిన కోట ఎం.సుబును యూనివర్శిటీ తరపున హృదయపూర్వకంగా అభినందిస్తున్నామన్నారు. కోట ఎం.సుబు మాట్లాడుతూ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ నుంచి తాను 1966లో ఇసిఇ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా అందుకున్నానన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేందుకు పూర్వ విద్యార్థిగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కెవి.రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ట్రై గ్రూప్ నుంచి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ కుటుంబానికి ఎంపీ బోసు పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

అన్నాయిపేట గ్రామ సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబు సోదరుడు రామకృష్ణ కుటుంబాన్ని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట జడ్‌పిటిసి మాజీ సభ్యులు ఇంత సంతోషం, ప్రముఖ వైద్యులు రాంబాబు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం మంజూరు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

వేట్లపాలెం గ్రామానికి నాలుగు నెలల చిన్నారి కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆమె వైద్యానికి రూ.18 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసినట్టు గురువారం రాత్రి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు తెలిపారు. చిన్నారి అనారోగ్యంపై తల్లిదండ్రులు దొరబాబును ఆశ్రయించగా ఆయన చిన్నారిని, తల్లిదండ్రులను సిఎం జగన్ వద్దకు తీసుకు వెళ్లి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.18 లక్షలు మంజూరు చేసినట్టు దొరబాబు తెలిపారు

కేశవరంలో సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - మండపేట

గర్భిణుల ఆరోగ్యంపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటుందని ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్నబాబు అన్నారు. గురువారం కేశవరంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రక్తహీనతతో ఇబ్బంది పడకూడదని, మహిళలు పౌష్టికాహార లోపాలతో ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తుందన్నారు. అనంతరం మాతా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించారు

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైపిపి ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకు విశేష కషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. పటవల పంచాయితీ కొత్తూరు గ్రామంలో ఎన్ . హెచ్. 216 నుంచి వలల తయారీ కేంద్రానికి ఓ.ఎన్. జి. సి. నిధులు రూ. 15 లక్షలతో తుల్యభాగ నది ఒడ్డున రిటైనింగ్ వాల్ నిర్మాణం, సి.సి. రోడ్డు ,అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు, ఎంపీపీ రాయుడు సునీత, ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జడ్పిటిసి దొమ్మేటి సాగర్, ఎంపీటీసీ తణుకు వరలక్ష్మి, సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, దూలిపూడి బాబీ, కొపనాతి నాగరాజు, మాజీ సర్పంచ్ కాలా సూరిబాబు, కొప్పిశెట్టి వెంకట్, కాలా వెంకటరమణ, కె. చంద్రశేఖర్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, కార్యదర్శి రమణమ్మ, కాశి లక్ష్మణస్వామి, రెడ్డి సతీష్, దెయ్యాల సత్యనారాయణ, రత్నకుమారి పాల్గొన్నారు.

ఘనంగా పిఠాపురం రాజా జయంతి

ప్రజాశక్తి-కాకినాడ

రావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహదూర్ (పిఠాపురం రాజా) జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఉన్న పిఠాపురం రాజా విగ్రహానికి 93 బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిఆర్ కళాశాలకు వెళ్లి అక్కడ రాజా చిత్రపటానికి పూలమాలలు వేశారు. కళాశాలలో అందుతున్న విద్యా సేవలను ప్రిన్సిపల్ కృష్ణారావు వద్ద తెలుసుకున్నారు. కళాశాలలో పిఠాపురం రాజా విగ్రహాన్ని ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని దీనికి పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలను అందిస్తామని గణేష్ చెప్పారు. జిల్లాలో రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను రాజా వారు అందించి విద్యాదాతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎవిడి మెంటారావు,కోరుప్రోలు గౌరీ నాయుడు, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, రావు విజయ్ పాల్గొన్నారు.


పిఠాపురం రాజాకి నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఉత్సాహంగా స్పేస్ వాక్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


స్పేస్ వాక్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఇస్రో సిబ్బంది

ఈ నెల 8న రాజమహేంద్రవరం నగరంలో నిర్వహించనున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం నందం గనిరాజు జంక్షన్ నుంచి విద్యార్థులతో నిర్వహించిన స్పేస్ వాక్‌కు కమిషనర్ దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి శ్రీహరికోట ఎస్‌డిఎస్‌సి గ్రూప్ డైరెక్టర్ పి గోపీకృష్ణ, షార్ ఎల్‌ఎస్‌ఎస్‌ఎఫ్ జిఎం ఎన్. విజయకుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె దినేష్ కుమార్, రాజమహేంద్రి మహిళా కళాశాల చైర్మన్ టికె.విశ్వేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళ లర్పించారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఇస్రో ఆధ్వర్యాన వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం దగ్గర రాకెట్స్, ఇతర పరికరాలతో కూడిన ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనను రోజుకి పదివేల మంది విద్యార్థులు తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మిగతా ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కాలేజీల్లో నిర్వహించడం సహజమని, అయితే ప్రజల మధ్యన ఇస్రో అంతరిక్ష వారోత్సవాలు ఏర్పాటు చేసిందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో వస్తున్న మార్పులపై విద్యార్థులు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన ఈ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. షార్ ఎల్‌ఎస్‌ఎస్‌ఎఫ్ జనరల్ మేనేజర్ ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ అంతరిక్ష వారోత్సవాలను పురస్కరించుకుని ఇప్పటికే విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్ పోటీలకు మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రజల నడుమ నిర్వహిస్తున్న అంతరిక్ష వారోత్సవాలు రికార్డు సష్టించబోతున్నాయన్నారు. మానవాళికి అవసరమైన సౌకర్యాల కల్పనకు ఇస్రో పరిశోధనలు నిరంతరం కొనసాగిస్తూ ఇప్పటికే ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని శ్రీహరికోట ఎస్‌డిఎస్‌సి గ్రూప్ డైరెక్టర్ పి గోపీకృష్ణ అన్నారు. అన్వేషణ నిరంతరం కొనసాగుతుందన్నారు. శ్రీహరికోట ఎస్‌డిఎస్‌సి హెడ్ బడ్జెట్ లీలా నాగ శ్రీనివాస్, పలువురు ఇస్రో సైంటిస్టులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

అమలాపురం రూరల్ : స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్, ఎమ్‌డి కె.శ్రావణ్‌దిలీప్ యాలంగి వరప్రసాద్, చోడే జాన్ పాల్, బి.శ్రీనివాస్, డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి, కరాటం సూరిబాబు తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంసోన్, ఎం.రోషిణి, ఎం.పార్వతి, అనురాధ, సత్యశ్రీ, సూర్యకుమారి, కవిత, రత్నవాణి పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ పొన్నాడ

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైసిపి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఎంఎల్‌శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. తాళ్లరేవు అంబేద్కర్ భవనంలో వైసిపి మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన జగనే ఎందుకు కావాలంటే సభలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి అత్యధిక స్థాయిలో పార్టీకి ఓటు బ్యాంకు వచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. గతంలో ఇతర పార్టీలకు వచ్చిన ఓట్లను సైతం మన పార్టీ వైపు మలుచుకునేలా పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాయుడు గంగాధర్, రేవు మల్లీశ్వరి, కాశీ లక్ష్మణస్వామి, ధూళిపూడి బాబీ, కోపనాతి నాగరాజు, రెడ్డి రెడ్డి బాబు, కాత్రేనికోన ఎంపిపి పాలెపు లక్ష్మి, ధర్మారావు పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

రాజపుడిలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రాజపుడిలో గ్రామ సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సచివాలయాన్ని స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వైద్యులతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 394 మంది వచ్చి పరీక్షలు నిర్వహించరన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపిడిఒ వసంత కుమార్, వైసిపి నాయకులు ఒమ్మి రఘురాం, ఉయ్యూరి నాని, కరుటూరి వీర్రాజు ఉన్నారు.

గొల్లలగుంటలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్


మండలంలోని గొల్లలగుంటలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రథయాత్ర కమిటీ దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు తొందర్లోనే కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, తిరుమల రాజు, మురళి రాజు, చింతాకుల ఈశ్వరరావు, రాయుడు గోవిందు, గుమ్మళ్ల అనంతలక్ష్మి, తిప్పన సత్యవతి, రాపాక లక్ష్మి, గెద్దాడ సత్యవేణి, గొల్లవిల్లి వరలక్ష్మి, చల్లా రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

15న రాత పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న థియేటర్ అటెండెంట్ పోస్టుకు ఈనెల 15న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ రాతపరీక్ష నిర్వహించనున్నట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ డ్రైవర్ గ్రేడ్-3 పోస్టులకు రాతపరీక్ష పుదుచ్చేరిలోని భారతీదాసన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 0413-2233398 నెంబర్లను సంప్రదించాలన్నారు.


ఎంపీ వైద్యలింగంకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా ఎంపి వైద్యలింగం పుట్టినరోజు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యులు, పుదుచ్చేరి పిసిసి అధ్యక్షులు వి.వైద్యలింగం 74 వ పుట్టినరోజు వేడుకలను యానాం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మల్లాడి సత్తిబాబు, అర్ధాని దినేష్‌ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్రీ రోడ్డులో గల మల్లాడి సత్తిబాబు కార్యాలయం వద్ద అభిమానుల సమక్షంలో భారీ కేక్‌ని కట్ చేశారు. అనంతరం బైక్ ర్యాలీను నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి బీరాస్వామి, దున్నా చక్రవర్తి, లంకే నాగూర్, లంకే అంజయ్య, లంకే శ్రీను, వేపాటి వెంకటేశ్వర్లు, లంకే జాన్, కెఎస్ఆర్ చౌదరి, లంక బంగారం పాల్గొన్నారు.